31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 20 జనవరి 2026
పేజీలు : 8

## జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయం

- పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 19 :** జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని మోతెరోడ్డులో గల పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 134 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పట్టణంలో త్వరలోనే 50 2లో

## మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు

- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 19 :** కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం 938 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2,98,40,444 కోట్ల రూపాయల జంబో చెక్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరా మహిళాశక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తుంది. ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆద్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో అన్ని రకాల పథకాలను మహిళల పేరు మీదనే అమలు చేస్తుంది.ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సోలార్ పవర్ ప్లాంట్‌లు,పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దె కు బస్సులు,ఉచిత స్కూల్‌యూనిఫామ్స్ అందిస్తుంది.మహిళలకు కు నైపుణ్య శిక్షణ,సమావేశ నిర్వహణ కోసం,5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరలో పూర్తికా బోతున్నదని తెలుపారు.మహిళలను ఆర్థికంగా స్వావలంబన చేయడం మరియు పేదరికాన్ని తగ్గించడం కోసం ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది.ఈ పథకం ప్రధానంగా స్వయం సహాయక సంఘాల ద్వారా అమలులో ఉంది.ఈ పథకం ముఖ్య లక్ష్యం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం,చిన్న వ్యాపారాలు మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం. వడ్డీలేని రుణాల వల్ల మహిళలు అప్పుల భారమేకుండా తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించగలుగుతున్నారు.ఈ రుణాలను కిరాణా దుకాణాలు,పాడి పరిశ్రమ, పశు పోషణ, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, హస్తకళలు, కుటీర పరిశ్రమలు వంటి పనుల కోసం వినియోగిస్తారు.దీనివల్ల మహిళల ఆదాయం పెరిగి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది,నాయకత్వ గుణాలు అభివృద్ధి చెందుతాయి మరియు సమాజంలో మహిళల స్థానం బలపడుతుంది. ఈ విధంగా ఈ పథకం మహిళా సాధికారతకు మరియు సమగ్ర అభి వృద్ధికి దోహదపడుతోంది. మహిళలకు శిక్షణ మరియు సమావేశాల నిర్వహణ కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా త్వరలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం పాటుపడుతూ బ్యాంకుల ద్వారా అత్యధికంగా ఋణాలు అందిస్తుంది. మెప్మాల ఆద్వర్యంలో వడ్డీ లేని ఋణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం.మహిళలు తమ స్వశక్తితో ఎదిగి ఉద్యోగాలు కల్పించే స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.మహిళలకు శిక్షణ మరియు సమావేశాల నిర్వహణ కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా 2లో




## గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- పంచాయతీ రాజ్ చట్టాలపై, పరిపాలనపై సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 19 :** గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు న్యాక్ సెంటర్ (నూకపల్లి, జగిత్యాల) లో 5 రోజుల శిక్షణ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచులుగా ఎన్నికైన ప్రతిఒక్కరూ దీనిని ఒక సువర్ణవకాశంగా భావించి సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. వచ్చే ఐదేళ్లలో పాలనపరంగా అభివృద్ధి,పరిపాలన అంశాల్లో మీ మార్క్ ఉండేలా భవిష్యత్తులో మీ పేరు చిరస్థాయిగా ఉండేలా గ్రామాలను అభివృద్ధి పరచాలని సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచులు అర్దం చేసుకోవాలని అన్నారు.కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు,పన్నులు ముఖ్యంగా గ్రామా లను అభివృద్ధి పరచలంటే పాలన పరంగా ఏం కావాలో ఈ శిక్షణ 2లో

## గ్రామాలలో ఆదర్శవంతమైన పాలన అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నూతన సర్పంచ్‌లకు 5 రోజుల శిక్షణ ప్రారంభం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 19 :** నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్‌లకు 5 రోజుల పాటు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్‌లకు,వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి,పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5సంవత్సరాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్‌లు అర్థం చేసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు,పన్నుల వసూలు,ఇతర ఆదాయ మార్గాలు,బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల 2లో

## జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి...**పడకల ఆసుపత్రి ప్రారంభమవుతుందన్నారు. అతి త్వరలో రూ.204 కోట్లతో నూతన ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రూ.5 కోట్లతో మహిళ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జిల్లాలో ఏటిసి సెంటర్ మంజూరుతో వృత్తి విద్యా విద్యార్థులకు ఉపయోకరంగా మారిందన్నారు. పట్టణంలో నీటి కొరత లేకుండా నూతనంగా ట్యాంకులను నిర్మించామని,సీఎం రేవంత్రెడ్డి చొరవతో జగిత్యాలకు రూ.62.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, నాయకులు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గట్టు సతీష్, దామోదర్ రావు, చెట్పల్లి సుధాకర్, క్యాదాసు నాగయ్య, బాలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఆదర్శవంతమైన పాలన అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడంపై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, సంబంధిత అధికారులు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు

**మొదటి పేజీ తరువాయి...**త్వరలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వం లక్ష్యంలో భాగంగా మన జగిత్యాల జిల్లాలో మహిళా సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.ఇదే స్ఫూర్తి తో మహిళలు వివధ రంగాల్లో మరింతగా సక్సెస్ కావాలని కోరారు.అనంతరం జగిత్యాల పట్టణంలోని 938 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2,98,40,444కోట్ల రూపాయల జంబో చెక్‌ను అందించారు.వడ్డీలేని రుణాలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి,జగిత్యాల ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్‌లకు మహిళలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన,ఏ.వో మెప్మా శ్రీనివాస్,జిల్లా సమాఖ్య అద్యక్షురాలు,జిల్లా సమాఖ్య సభ్యులు,వివిధ పట్టణ,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు,సభ్యులు, మెప్మా సిబ్బంది,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీ పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం

**-కరీంనగర్ బాలుర-3లో పోస్టర్ ఆవిష్కరించిన గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేకరి, కరీంనగర్, జనవరి 19 :** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల లో అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలంలోని మగ్ధూమ్ పూర్ బాలుర-3 కళాశాలలో సోమవారం పోస్టర్ ను ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాలలు పనిచేస్తున్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మైనారిటీ విద్యాభివృద్ధికి మైనార్టీ గురుకులాలు దోహదపడతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ చంద్రమోహన్ మాట్లాడుతూ చివరగా అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరిఫ్, ప్రిన్సిపాల్ చంద్రమోహన్, వార్డెన్ ఇంతియాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా టీచర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆదర్శవంతమైన సుపరిపాలన అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు.శిక్షణ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో హాజరయ్యి శిక్షణ పొందిన నిపుణుల సమక్షంలో కూలంకషంగా శిక్షణ పొందాలన్నారు. పన్నుల వసూలు,ఇతర ఆదాయ మార్గాలు,బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ,గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్‌లు గమనించాలని,వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించు కుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని,గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు,లే - ఔట్‌లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు,నిధులు అందిస్తాయని సదరు నిధులు మన గ్రామంలో సరైన విధంగా ఉపయోగించి అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 మరియు నియమ నిబంధనల కరదీపిక ప్రకారం సర్పంచులు 14 రకాల రిజిస్టర్లు నిర్వహణ ,సక్రమంగా గ్రామసభల నిర్వహణ, అలాగే చట్టంలో పొందుపరిచిన అన్ని రకాల నిబంధనలు గ్రామ పంచాయతీ లో పాటించాలి అని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు,బిల్లుల నమోదు,చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.గతంలో ప్రారంభించిన నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు మరియు క్రీడా ప్రాంగణాలు లాంటి వాటిని కూడా ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు.గ్రామాల్లో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులను అలాగే ఇతర అధికారులను సమన్వయం చేసుకొని సుపరిపాలన అందించాలని, ఆయా గ్రామాలని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, సమావేశం మినిట్స్, ఖర్చు పద్దుల వివరాలను సక్రమంగా ఉండే విధంగా పరిశీలించాలన్నారు.ప్రజలకు అన్ని రకాల మౌళిక సౌకర్యాలను అందించే విధంగా చర్యలు తీసుకొని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని మీ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా మీ మార్క్ పరిపాలన అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్,జిల్లా డిప్యూటీ సిఈవో పి.నరేష్,శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి రేవంత్, ఎంపిడివోలు,ఎంపివోలు,టివోటిలు, సంబంధిత అధికారులు, డిపివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు టికెట్లను కేటాయిస్తాం**

**-ఎంఐఎం కార్పొరేటర్లను అత్యధికంగా గెలిపిస్తే.. కరీంనగర్ ను రాష్ట్రంలోనే రోల్ మోడల్ చేస్తాం**

**-మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం 50 డివిజన్లలో పోటీ చేయబోతుంది**

**-మేయర్, డిప్యూటీ మేయర్లను కైవసం చేసుకొని ఎంఐఎం జెండా ఎగురవేస్తాం**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేకరి,కరీంనగర్, జనవరి 19 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ 40డివిజన్లలో కమిటీలు ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉందని, 50 డివిజన్లలో పోటీ చేసి 36డివిజన్లలో విజయఢంకా మోగించి మేయర్, డిప్యూటీ మేయర్లను కైవసం చేసుకుంటుందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నగరంలోని 37వ డివిజన్ నుంచి బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్లు ఖమరొద్దీన్ షబ్బీర్, ఎస్ఏ అజీజ్ తో పాటు వారి అనుచరులు, కుటుంబ సభ్యులు, జిల్లా నలుమూలల నుండి దూదేకుల సంఘం నుంచి 800మంది, 37వ డివిజన్ నుంచి 200 మంది, సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి గులాం అహ్మద్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గులాం అహ్మద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రజల ఆకాంక్షకు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా మద్దతు ఉన్నవారికి ఎంఐఎం పార్టీ నుంచి టికెట్లు కేటాయిస్తామన్నారు. ప్రజా సమస్యలను తీర్చే వారికి, సమాజ చేసిన వారికి ఎంఐఎం లో గుర్తింపు ఉంటుందన్నారు ఒకే ఒక్కసారి ఎంఐఎం పార్టీకి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను ఏ విధంగా తీసుకురావాలో ఎంఐఎం పార్టీ నాయకత్వానికి తెలుసన్నారు. అత్యధికంగా కార్పొరేటర్లను గెలిపించి కార్పొరేషన్ను ఎంఐఎం పార్టీకి అప్పగిస్తే కుల మతాల కతీతంగా, వర్గ విభేదాలకు తావు లేకుండా, అవినీతి, రహితంగా ఆదర్శవంతమైన పాలనను అందిస్తూ, కరీంనగర్ నగరాన్ని దేశంలోనే రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కరీంనగర్ పట్టణంలో ఎంఐఎం పార్టీ పురుడు పోసుకొని 50ఏళ్లు గడిచాయని, గడచిన 6సంవత్సరాల క్రితం నగరంలో ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తున్నామన్నారు. ఇతర రాజకీయ పార్టీలకు ఇన్ని రోజులు అవకాశం ఇచ్చారు.. ఒక్కసారి ఎంఐఎం పార్టీని ఆదరించి, అక్కున చేర్చుకోవాలని, రాబోయే 5ఏండ్లలో ఇతర పార్టీల కంటే మెరుగ్గా ఎంఐఎం పార్టీ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుందో చూడాలన్నారు. కరీంనగర్ ప్రజల మీద తమకు భరోసా ఉందని, ఎంఐఎం పార్టీకి ఈసారి ప్రజలు ఎక్కువ సంఖ్యలో కార్పొరేటర్లను గెలిపించి ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కోవిడ్-19, లాక్ డౌన్ లో ప్రజలు ప్రాణభయంతో బయటకి రానటువంటి పరిస్థితుల్లో.. ఎంఐఎం పార్టీ నాయకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, కుల, మతాలకతీతంగా ప్రజలకు విస్తృతంగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉచిత మందులు, హాస్పిటల్ సేవ, అంతిమ సంస్కారాలు, ఉచిత రేషన్, పేదలకు ఆర్థిక సాయం, ఉచిత కూరగాయల పంపిణీ, ఉచితంగా ఆక్సిజన్ కాన్సాటేటర్లను అందుబాటులోకి తీసుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయని, పనులను కరీంనగర్లో ఎంఐఎం పార్టీ చేసి చూపించిందన్నారు. రంజాన్ మాసంలో పోలీసు నిబంధనలు పకడ్బందీగా అమలు జరిగిన నేపథ్యంలో, కరీంనగర్లో పోలీసులతో మాట్లాడి అన్ని వర్గాల వారికి రవాణా సౌకర్యాలు కల్పించామన్నారు. తరావిహ్ నమాజ్ చదివేందుకు, ఏతేకాఫ్ పాటించేందుకు బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సాయంతో, అప్పటి రాష్ట్ర డిజిపితో మాట్లాడి కరీంనగర్ పట్టణంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తరావీహ్ నమాజ్ ఆచరించేందుకు, ఏతే కాఫ్ పాటించేందుకు వీలు కల్పించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించిన ఘనత ఎంఐఎం పార్టీ దేనన్నారు. అందుకే మయం పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ లో, ఉమ్మడి జిల్లా మున్సిపల్ లలో ఎక్కువ స్థానాలు గెలువబోతుందన్నారు. ఈ కార్యక్రమం లో.. నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, బర్కత్ అలీ, సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఇబ్రహీం, ఆతిన,ఖమరొద్దీన్,ఖాజా,అఖీల్ ఫిరోజ్, అలిబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, సాజిద్, ఖాజా మజారొద్దీన్, అబ్దుల్లా అసిమ్, అంజద్ ఖాన్, లింగంపల్లి శ్రీనివాస్, గాలి రాజు తదితరులు పాల్గొన్నారు.



# మూలరాంపూర్ పొన్కల్ సదర్‌మట్ ప్రాజెక్టుగా పేరు మార్చాలి

**-సదర్ మాట్ బ్యారేజ్‌లో ఇబ్రహింపట్నం మండలానికి వాట ఉంది**

**-బిజెపి రాష్ట్ర నాయకులు బద్దం గంగాధర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (19) :** సదర్ మాట్ బ్యారేజ్ లో ఇబ్రహింపట్నం మండలనికీ వాట ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు బద్దం గంగాధర్ అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బద్దం గంగాధర్ మాట్లాడుతూ సదర్ మట్ బ్యారేజ్ లో 80% జగిత్యాల జిల్లా రైతుల భూములు పోతే పది ఇరవై శాతం భూములు నిర్మల్ జిల్లా వారివి ప్రాజెక్టు లో పోయాయిమని, స్టొరేజ్ వాటర్ ద్వారా ఎద్దండి గ్రామంలోని ప్రజల పంట పొలాలు నీటమునగడం ఇది ప్రాజెక్టులో ఇంజనీర్లది ప్రాజెక్టు రూప కల్పన చేసిన వాళ్లది తప్పుదమన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అంతే తప్పు ఉందని గేట్ నెంబర్ 55 నుండి వెళ్లే నీరు గంగనాల కాల్వ దానికి అడ్డుగా ప్రాజెక్టుకు అవసరంలేని చెత్తా చదరాలను కాల్వకు అడ్డుగా పెట్టడం వల్ల నీరు గంగనాల కాల్వ ద్వారా రైతులకు వెళ్ళవలసిన నీరు అదే గంగలోకి తిరిగి వెళ్తుంది దీని ద్వారా స్టోరేజ్ వాటర్ సంగతి దేవుడెరుగు రావాల్సిన నీళ్లు కూడా రావడం లేదు గంగ కాల్వ ద్వారా మండలం లోని వేములకుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, యామాపూర్ , పకీరు కొండాపూర్ చెరువు మరియు మొగిలిపేట్ చెరువు, ఓబులాపూర్, మల్లాపూర్ ఉత్తరభాగం ద్వారా సంగం శ్రీరాంపూర్, దామరాజు పల్లి, వాల్గొండ వరకు వెళ్లే గంగ కాలువ ఈ చెత్తాచెదారం అడ్డు పెట్టడం వల్ల వెళ్లలేకపోతున్నాయన్నారు. ప్రాజెక్టు స్టోరీ నీరు ఎనిమిది వేల ఎకరాలకు చేరాల్సి ఉండగా కనీసం 800 ఎకరాల కూడా వెళ్లడం లేదన్నారు. ఇక తల లేనివాడు శంకుస్థాపన చేస్తే తోక లేనివాడు ప్రారంభోత్సవం చేసినట్టు ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు తక్షణం బ్యారేజ్ పేరు మార్చి మూలరంపూర్ పొన్కల్ ప్రాజెక్టుగా లేదా మూలరాంపూర్ పొన్కల్ సదర్ మట్ ప్రాజెక్టుగా పేరు మార్చాలని ఆయన డిమాండ్ చేశారు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాలతో ప్రాజెక్టు నూ పరిశీలించి విషయం వారికి విన్నవిస్తామన్నారు. ప్రాజెక్టు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేసినప్పుడు ఉన్న గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తప్పిదాల వల్లనే ఇదంతా జరిగిందని,ఈ సమస్యలన్నీ పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిసు రాజేందర్, జిల్లా నాయకులు తిగల శ్రీధర్ రెడ్డి, జిల్లా దళిత మొర్చ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్,కోటగిరి వెంకటస్వామి, మాలేపు శ్రీనివాస్,గుడ రాంరెడ్డి,పోన్నం గణేష్, ఇబ్రహీంపట్నం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 19 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల హక్కులను కాలరాస్తుంది

**-వీబిజి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చెయ్యాలి**

**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 19 :**

కేంద్రంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కులీల హక్కులను కాలరాస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించిన సమావేశం కూ ఆమె హాజరయ్యారు. ఈ సమావేశం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరిం చాలని, దానికోసం క్షేత్రస్తాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీబిజి రామ్ జి పథకం ద్వారా కూలీలకు జరుగుతున్నా అన్యాయం ను వివరించాలని జాతీయ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అల్కలాంబ, మొగిలి సునీతా రావు లు సూచించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉపాధి కూలీల వివరాలు, జాబ్ కార్డుదారుల వివరాలపై దృష్టి సారించాలని, అలాగే జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీల తో సమావేశం అయ్యి, కేంద్దా ప్రభుత్వం నిరంకుశ విధానాలను, మహాత్మా గాంధీ పేరు తొలగించడం వంటి విషయాలను వివరించి చెప్పాలన్నారు. ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనాలు గతంలో 100 శాతం కేంద్రం భరించేది అని, ప్రస్తుతం బిజెపి చట్టం సవరించి 60శాతం నిధులు మాత్రమే ఇస్తూ, రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారం మోపుతుందని దీనివల్ల రాష్ట్రం పై ఆర్థిక భారం పడితే వేతనలా చెల్లింపులు జాప్యం అయ్యే పరిస్థితి నెలకొంటుందని కూలీలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందనే విషయాన్నీ కూలీలకూ ఈ సమావేశం ద్వారా చెప్పాలన్నారు. గతంలో క్రమం తప్పకుండ గ్రామ పంచాయతీ లకు నిధులు ఉండేవని, కేంద్రం తెచ్చినా కొత్త పథకంతో ప్రమాణలా ఆధారంగా నిధులు కేటాయింపు జరుగుతుందని, అలాగే డిజిటల్ విధానం అమలు చెయ్యడం తో ఆ సౌకర్యం లేని నిరుపేదలు ఇబ్బంది పడుతారానే విషయాన్ని వారికి అర్థం అయ్యేలా తెలుపలన్నారు. కూలీలను ఇబ్బందికీ గురి చేసే ఈ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పూర్వ విదనం లోనే అమలు చెయ్యాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు. మహిళా కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర బాధ్యులు అల్క లంబ, మొగిలి సునీతా రావు ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి కూలీలకు వివరిస్తామని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం అక్షయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విధ్యర్దులకు స్టడీ మెటీరియల్ ను అందచేశారు.ఈకార్యక్రమంలో ఎంఇఓ బండారి మదు,పాఠశాల ప్రాధనోపాధ్యాయులు గణేష్,మాజీ కోప్షన్ ఎలేటి చిన్న రెడ్డి,ఎస్ఐ అనిల్,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,ఉపాధ్యాయులు చిన్నయ్య,స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన త్రిష



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జనవరి 19 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోటకు చెందిన జైనపురం త్రిష ఈ నెల 19 నుండి 23 వరకు గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథ్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ సాయికుమార్ తెలిపారు. త్రిష ధర్మారం లోని తెలంగాణ మోడల్ స్కూల్ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ నవంబర్ 7వ తేదీ నుండి 9వ తేదీవరకు నారాయణపేట జిల్లాలో జరిగిన 69వ, ఎస్ జి ఎఫ్ అండర్ 17 హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభకనబరిచిజాతీయస్థాయి పోటీలకుఎంపికైనట్లు తెలిపారు. తన ఎంపిక పట్ల హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జిట్టవేణి శ్రీనివాస్ , ట్రెజరర్ కలిగేటి శ్రీనివాస్ , జెట్టిపల్లి అశోక్ లు ,గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం , ఉప సర్పంచ్ అరిగెల జయవ్వ , మాజీ సైనికులు ముదుగంటి వెంకటరమణారెడ్డి, ఎండీ ఆఫీస్,ఏఎస్ఐ (సీఐఎస్ఎఫ్) బాస మహేష్ , స్కూల్ పి ఈ టి కొమురయ్య, గ్రామస్థులు అభినందించారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 19 :** గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని ధర్మపురి ఎస్ఐ గురక మహేష్ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులను అందజేశారు. గత వారం రోజులుగా తిమ్మాపూర్ బూరుగుపల్లి గ్రామాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ వావిలాల జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథి ధర్మపురి హాజరైన ఎస్ఐఐ మాట్లాడుతూ క్రీడలలో రాణించి గ్రామానికి గుర్తింపు తీసుకరావాలని, క్రీడలు శరీర ధారుద్యం తో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ పంచాయతీ కార్యదర్శి హరీష్, జిపిఓ ఉదయ్ కుమార్ బూరుగుపల్లి సర్పంచ్ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి నవీన్ వెంగల్దాస్ శ్రీనివాస్, కడారి సంపత్ రెడ్డి, తిమ్మాపూర్ వార్డు సభ్యులు, గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**చురకలు విలేకరి,బీర్‌పూర్,జనవరి 19 :** బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన తోట రమేష్(21) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బీర్ పూర్ ఎస్ఐ ఎస్.రాజు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం తోట రమేష్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుండగా, జీవితంపై విరక్తి చెందిన జనవరి 13న గడ్డి మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, అతనిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారని, సోమవారం తోట రమేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుని సోదరుడు తోట నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నల్లనీటి పైప్‌లైన్ లీకేజీలకు తక్షణ పరిష్కారం

**-ప్రజల సమస్యపై పాలకవర్గం స్పందన**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 19 :** కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొద్ది రోజులుగా ఇంటింటికి వెళ్లే నల్లనీటి పైప్‌లైన్లలో లీకేజీలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో, ఉపసర్పంచ్ సయ్యద్ రఫీక్ సోహెల్ మరియు 13వ వార్డు సభ్యుడు తూటి రాజులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా



పరిశీలించారు. సమస్య తీవ్రతను గమనించిన వెంటనే అధికారులతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను హుటాహుటిన ప్రారంభించారు. లీకేజీల కారణంగా నీటి నిల్వలు ఏర్పడి దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవడం గ్రామ పాలకవర్గం బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. పైప్‌లైన్లను పునరుద్ధరించి నల్లనీటి ప్రవాహం సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్‌తో పాటు 13వ వార్డు సభ్యుడు తూటి రాజు, 1వ వార్డు సభ్యుడు మిట్ట సందీప్, కమాన్‌పూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిగురు రవీందర్లు మరమ్మత్తుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## గులాం అహ్మద్ హుస్సేన్ చొరవతో

# బాధిత విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

**-బాధిత విద్యార్థి కుటుంబానికి 2లక్షల చెక్ అందజేసిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**-రాష్ట్ర ప్రభుత్వానికి, సెక్రటరీ షఫీయుల్లాకు కృతజ్ఞతలు తెలిపిన గులాం అహ్మద్ హుస్సేన్**

**చురకలు ప్రతినిధి, కరీంనగర్ రూరల్, జనవరి 19 :** కరీంనగర్



రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3లో ఇంటర్ చదువుతున్న నదీమోద్దీన్ అనే విద్యార్థి 2025 అక్టోబర్ నెలలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా.. ఈనేపథ్యంలో..2025 అక్టోబర్ 22న బాధిత పేద కుటుంబానికి 2లక్షలు మంజూరు చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, టెమ్రీస్ సెక్రటరీ షేఫియుల్లాను హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తికి స్పందించిన సెక్రటరీ షఫియుల్లా, ఇటీవలే 2లక్షలను మంజూరు చేశారు. మంజూరైన చెక్ ను బాధిత విద్యార్థి కుటుంబానికి సోమవారం మగ్ధుమ్ పూర్ లోని టేమ్రిస్ బాలుర3 కళాశాలలో రెండు లక్షల చెక్ ను గులాం అహ్మద్ హుస్సేన్ అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కుటుంబానికి పెద్దది ఎక్కువగా ఉన్న ఈ విద్యార్థి ప్రమాదవశాత్తు మరణించడంతో బాధిత కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ఈ పేద కుటుంబానికి తన విజ్ఞప్తి మేరకు బాసటగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులకు, టేమ్రిస్ సెక్రటరీ షఫియుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, ప్రిన్సిపాల్ చంద్రమోహన్, డిప్యూటీ వార్డెన్ ఉస్మాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 19 :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నరసింహులును, ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి, వార్డు సభ్యులను, పదవీకాలం పూర్తి చేసుకున్న ఎల్లారెడ్డిపేట సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డిని ఎల్లారెడ్డిపేట పట్టణ మున్నూరు కాపుసంఘం అధ్యక్షులు వద్నాల నారాయణ ఆధ్వర్యంలో సోమవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి



చేసుకో వడం కోసం తమ పాలక వర్గానికి మున్నూరు కాపులు తమ వంతు సహాయ సహకారాలు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు నందికిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు మీసం రాజం మాట్లాడుతూ గ్రామాన్ని నూతన పాలకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని అభివృద్ధి లో తమ వంతు సహకారం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి, జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రచార కార్యదర్శి బంధారి బాల్రెడ్డి , పట్టణ మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు బాధ రమేష్, వద్నాల లక్ష్మణ్ జవ్వాజీ లింగం, ప్రధాన కార్యదర్శులు మేగి నర్సయ్య, ఒద్నాల ఆంజనేయులు ప్రతినిధులు ఎండ పెల్లి పర్శరాములు, బాధ ఎల్లం తేలు శంకర్, కటుకం బాలయ్య, రామచంద్రం, అల్లం దేవయ్య, న్యాల కంటి దేవరాజు, నారాయణ, బాధ పర్శరాములు, రాజు, లక్ష్మణ్, వద్నాల రాజు ,భాస్కర్, తదితరులు పాల్గొని వారిని సన్మానించారు.

# నేడు సమ్మక్క సారలమ్మల వద్ద దుకాణాల వేలం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 19 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో శ్రీ సమ్మక్క సారమ్మల గద్దెల వద్ద మంగళవారం దుకాణాల వేలంపాట వేయడం జరుగు



తుందని జాతర కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు జాతర ఆవరణలో కోళ్ల అమ్ముటకు, టెంకాయలు అమ్ముటకు, పసుపు కుంకుమ తదితర వాటిని అమ్ముటకువేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో పాల్గొని వారు ఉదయం తొమ్మిది గంటలకుహాజరుకావాలని సూచించారు.

## కన్నాల సర్పంచ్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 19 :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా ఇటీవల గెలుపొందిన ప్రజా సేవకులు, ప్రజా నాయకుడు గుడిసె గట్టయ్య యాదవ్‌కు యాదవ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్ ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ కాంటెస్టెడ్ మెంబర్ పొన్నం రవీందర్ యాదవ్ కూడా పాల్గొని గుడిసె గట్టయ్య యాదవ్‌ను అభినందించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో గుడిసె గట్టయ్య యాదవ్ అంకితభావంతో పనిచేస్తారని, సర్పంచ్‌గా కన్నాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్ధి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, యాదవ సమాజం నుంచి ప్రజాప్రతినిధులు ఎదగడం గర్వకారణమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## ఘన్ముక్ల మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఆన్ లైన్లో దరఖాస్తులు

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 19 :** వీణవంక మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతితో పాటు 7 నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ తెలిపారు. ఈనెల



28 నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉదయం 6వ తరగతి వారికి, మధ్యాహ్నం మిగిలిన తరగతుల వారికి ఉంటుందని తెలిపారు. 6వతరగతిలో 100 సీట్లు, 7నుంచి 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షకు సంబంధించి ఆదర్శ పాఠశాల ఘన్ముక్ల లోనే పరీక్ష కేంద్రం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ఘన్ముక్ల పాఠశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని కోరారు.

## ఎన్నికల ఖర్చులు 23వ తేదీ లోపల సమర్పించాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 19 :** కమాన్ పూర్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పోటీ చేసిన వారు ఈనెల 23వ లోపల ఖర్చుల వివరాలు తెలియజేయాలని ఎంపీడీవో సాదినేని ప్రియాంక కోరారు. ఐదువేల జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులకు రెండు లక్షల 50 వేలు వార్డు సభ్యులకు అలాగే



5000 కంటే తక్కువ జనాభా కలిగిన సర్పంచ్ అభ్యర్థులకు 1,50,000 వరకు వార్డు సభ్యులకు 30 వేల వరకు ఖర్చు చేయడం ఒక అవకాశం కలదని పేర్కొన్నారు. నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ముగిసే వరకు ఖర్చుల వివరాలు తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలు సమర్పించని చొ వారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించబడతారు. ఏదైనా సందేహాలు ఉన్నాచో సహాయ ఎన్నికల ఖర్చుల అధికారి నరేష్ 9494783280. సంప్రదించాలని సూచించారు.

# క్రికెట్ విజేతగా కుక్కల గూడూరు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 19 :** పాలకుర్తి మండల స్థాయి క్రికెట్ పోటీల్లో లో కుక్కల గూడూర్ టీమ్ ఫైనల్ లో విజేత గా నిలిచింది కప్ మరియు ప్రైస్ మనీ మాజీ జడ్పీ టీసీ చొప్పరి సదానందం మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అందజేశారు.విన్నర్ మొదటి బహుమతి కుక్కల గూడూర్ 20,000/- రూపాయలు అందజేయగారన్నర్ కు సెకండ్ బహుమతి భామ్లా నాయక్ తండా10,000/-రూపాయలు అందజేశారు.ప్రైస్ మనీ మరియు కప్ అందచేసిన మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం,డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ క్లబ్ గ్రౌండ్ లో పాలకుర్తి మండలం లోని అన్ని గ్రామాల టీంలతో ఎం ఎస్ ఆర్ పాలకుర్తి మండల స్థాయి క్రికెట్ పోటీలను డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా 28 టీమ్ లు పాల్గొన్నాయి.మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ భామ్లా నాయక్ తండా, కుక్కల గూడూర్ మధ్య హోరాహోరిన జరిగిన మ్యాచ్ లో కుక్కల గూడూర్ టీమ్ విజయం సాధించాయి.గెలిచినా కుక్కల గూడూర్ టీమ్ ను అభినందిశీచి కప్ అంద చేశారు. టోర్నమెంట్ నిర్వహించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్యని నాయకులు అభినదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులను వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమైనది అని అభివర్ణించారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచుతాయి అని అన్నారు అదే విదంగా ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు మెంటల్ ఫిట్ నెస్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుంది అని అన్నారు.విజయం సాధించిన టీంలను అభినందించి మ్యాన్ ఆఫ్ థా మ్యాచ్ మరియు టోర్నమెంట్ ఆఫ్ దా సీరిస్ ట్రోఫీలను అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర రమేష్, కొత్తపల్లి సర్పంచ్ మహేష్,ఉపసర్పంచ్ సంతోష్, భామ్లా నాయక్ తండా సర్పంచ్ అంజి నాయక్, మాజీ ఎంపీటీసీ పాత రవీందర్, దేవి లక్ష్మి నర్సయ్య, మాజీ సర్పంచ్ రాజ్ నాయక్,కొండ్రా శంకర్,మాజీ ఉపసర్పంచ్ సంపంగి నర్సిములు, కుమార్ గౌడ్, బాధవత్ శంకర్ నాయక్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ ప్రసాద్ తలారి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు భూతాగడ్డల రమేష్, వార్డ్ సభ్యులు సజ్జు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# మనుషులను కరుస్తున్న వీధి కుక్కలు, కోతులు

**-వ్యర్థాలతో దుర్వాసనతో కంపుకొడుతున్న రోడ్లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 19 :** చికెన్ మటన్ సెంటర్ల వ్యర్థాలు తిని వీది కుక్కలు పిల్లలను పెద్దలను మనుషులను తరచుగా కరుస్తున్నాయి.అంతే కాకుండా వ్యర్థాలతో రోడ్లు దుర్వాసనతో కంపుకొడుతున్నాయి.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మటన్ చికెన్ సెంటర్ల నిర్వాహకులు మటన్ చికెన్ విక్రయించేటప్పుడు మటన్ చికెన్ సెంటర్లలో మిగిలే వ్యర్థాలను దుమాల,గొల్లపల్లి రాగట్లపల్లె,కిష్టంపల్లి రోడ్లవైపురోడ్లపక్కన విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ పడవేయడంతోఅట్టి వ్యర్థాలను వీది కుక్కలు ,కోతులు ఎగబడి పీక్కు తింటున్నాయి. దీంతో కుక్కలకు కోతుల కు ప్రతిరోజు ఆహారంగా వ్యర్థాలు దొరకకపోవటంతో అవి వీదుల్లో పిల్లలపై పెద్దలపై మనుషుల పై తరచుగా దాడులకు తెగబడుతు న్నాయి.దీంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కుక్కల కోతుల దాడులు రోజు రోజుకు పెరిగిపోయి ప్రజలు ప్రమాదాలకు గురి అవుతూ వైద్యం కోసం ఖర్చుల పాలవుతూ ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సర్పంచ్లు పాలక వర్గాలు మటన్ చికెన్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకొని మటన్ చికెన్ వ్యర్థాలను రోడ్ల ప్రక్కన ఎక్కడబడితే అక్కడ పడవేయకుండా దుర్వాసన రాకుండా చర్యలు తీసుకొని గ్రామ పంచాయతీ చెత్త బండికి ఇచ్చే విదంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎల్లారెడ్డిపేట పిహెచ్‌సిని సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 19 :** ఎల్లారెడ్డిపేట పిహెచ్ సి నిఎంసి హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రబాబు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా నాగేంద్ర బాబు ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్, ప్రభుత్వ డెలివరీ గురించి చర్చించారు.నార్మల్ డెలివరీ కావడానికి మోటివేషన్ చేయాలని గర్భం దాల్చిన స్త్రీలు చేసే వ్యాయామం గురించి వివరించారు.సోమవారం ఎల్లారెడ్డిపేట పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరియా అంజుమ్ గర్భవతులకు పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారిపై ఇసుక లారీల పార్కింగ్



**-ఇబ్బంది పడుతున్న ప్రజలు, ప్రయాణికులు**

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 19 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని చల్లూరు, కొండపాక,పోతిరెడ్డిపల్లి మానేరు ప్రవహిక ప్రాంతంలో ఇసుక రీచ్ ల నుండి లారీలలో ఇసుకను తరలిస్తున్నడంతో కరీంనగర్ నుండి జమ్మికుంట రహదారిపై వందల లారీలు కిలో మీటర్ల మేర రహదారి పై పార్కింగ్ చేయడంతో ఈ రహదారి వెంబడి వెళ్లే ప్రజలకు వాహనాదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు.అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు, కోరుతున్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 19 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు సోమవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 58 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 23 మంది ఉద్యోగులు హాజరై, 20 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ జి.యం/ఎస్టేటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సభ్యురాలిగా భాగ్యలక్ష్మి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 19 :** కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇలుగురాళ్ల భాగ్యలక్ష్మి తెలంగాణ ప్రభుత్వ పెద్దపల్లి జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యురాలిగా నియమిస్తూ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులను జారీ చేశారు. ఈమెతోపాటు కవ్వంపల్లి సతీష్ దావు రమేష్ జాడీ ప్రభాకర్ పరీక్ష విజయలను సభ్యులుగా నియమించారు.కాగా ఈ నియామక పత్రాన్ని జిల్లా ఎస్సీ ఎస్టీ అధికారి రవీందర్ అందజేశారు.ఈ సందర్భంగా పలువురు భాగ్యలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నల్లనీటి పైప్‌లైన్ లీకేజీలకు తక్షణ పరిష్కారం

**-ప్రజల సమస్యపై పాలకవర్గం స్పందన**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,జనవరి 19 :** కమాన్‌పూర్ మండలంలోని సిద్దిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొద్ది రోజులుగా ఇంటింటికి వెళ్లే నల్లనీటి పైప్‌లైన్లలో లీకేజీలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి దృష్టికి తీసుకురావడంతో,ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ మరియు 1వ వార్డు సభ్యురాలు మబ్బు పుష్పలత-వెంకటేష్ క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్య తీవ్రతను గమనించిన వెంటనే అధికారులతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను హుటాహుటిన ప్రారంభించారు. లీకేజీల కారణంగా నీటి నిల్వలు ఏర్పడి తలెత్తే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవడం గ్రామ పాలకవర్గం బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు.పైప్‌లైన్లను పునరుద్ధరించి నల్లనీటి ప్రవాహం సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన పనులు చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ తో పాటు,1వ వార్డు సభ్యురాలు మబ్బు పుష్పలత-వెంకటేష్ ,మరమ్మత్తుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 19 :** రోడ్డు ప్రమాదాల నివారణ అనేది కేవలం పోలీసుల పని మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో వాహనదారుల్లో అవగాహన కల్పించె ఎందుకు ఆయన ప్రత్యేక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్



నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రధానంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలి. ఇది ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి 80 శాతం కాపాడుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల కలిగే ప్రమాదాలు కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లి దండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని,లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. అతి వేగం వద్దు వేగం కన్నా ప్రాణం ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలి. నిబంధనల ప్రకారం నిర్ణీత వేగంతోనే ప్రయాణించాలని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని సీఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీలో గులాబీ గెలుపు తథ్యమే

**-కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి**
**-సర్వే ఆధారంగా టికెట్లు**
**-కాంగ్రెస్,బిజెపిలకు అభ్యర్థులు దొరకడం లేదు**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 19 :** రాబోయే హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీ 25 సీట్లు గెలుస్తుందని, మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరేయడం ఖాయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జోస్యం



చెప్పారు. సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ అభివృద్ధి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందని, దాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులు దొరకడం లేదని, 30 స్థానాలకు గానూ 25 మందికి పైగా అభ్యర్థులు విజయం సాధిస్తున్నారని సర్వే ఫలితాలు చెప్తున్నాయన్నారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులకు సర్వే ఆధారంగా టికెట్లు ఇస్తామని అయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని, దీన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకోసం కలిసికట్టుగా పనిచేయాలని అయన కోరారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుందని అయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్, ధనవర్ష రాజు, తాళ్ళపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు కేసిరెడ్డి లావణ్య, మారేపల్లి సుశీల, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మొలుగు సృజన పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్...

**-వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు**
**-మేయర్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు..**
**-కార్పొరేషన్ ను కైవసం చేసుకుంటాం.. కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్.. జనవరి 19 :** మున్సిపల్ ఎన్నికల వేళ



బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదదిమురళి (56వ డివిజన్) పెద్దపల్లి రజనీది రవీందర్ (45వ డివిజన్) వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదాదిమురళి పెద్దపెల్లి రజినిది రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నదని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు ముందే నామారూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా సాగుతున్నాయని రాజేందర్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా భావిస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి అభినందనలు



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 19 :** జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడ విశ్వబ్రహ్మణ సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన కోరుకంటి రాము, ప్రధాన కార్యదర్శి సదాచారి, కార్యవర్గ సభ్యులు సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని డా. భోగ శ్రావణి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాల్, సుదర్శన్, రమణాచారి, నారాయణ, సత్తయ్య, కోరుకంటి శ్రీనివాస్, కోరుకంటి రవి, నగసముద్రం రాజశేఖర్, బాలేపు బాలాజీ, వేములవాడ సుదర్శన్, కొత్తపల్లి విశ్వంభర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత ఎన్ టి రామారావు వర్ధంతి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 19 :** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, చలన చిత్ర నటదిగ్గజం దివంగత నందమూరి తారక రామారావు 30వ,వర్ధంతిపురస్కరించుకొని ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ఆయన వీరాభిమానులు, తెలుగుదేశంపార్టీ నాయకులు,వెల్గటూర్,రాజారాంపల్లి ప్రాంతాల్లో ఆదివారం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, ఆయన సేవలను కొనియాడా రు.అనంతరం పళ్ళు,మజ్జిగ ప్యాకెట్లు,స్వీట్లు పంపిణి చేశారు. టీడీపీ ఎండపల్లి మండల అధ్యక్షుడు రాయంచు సదాశివ్ గుప్త, వీరా భిమాని సముద్రాల రమేష్ గుప్తా, మడపసత్యనారాయణ,శివ శ్రీనివాస్, లక్ష్మణ్,రవి,కిరణ్,చంద్రయ్య, దాసు, సతీష్, శ్రీనివాస్,వెల్గటూర్లో తిరుపతి, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 19 :** వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉందని, ఇక్కడ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే.. రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకునే అవకాశం ఉందన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని, ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. డా. సురంజన్ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుందని అయన స్పష్టం చేసారు. డా. సురంజన్ ఈ సందర్బంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని, అయన నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ లో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి పాల్గొన్నారు.

# పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు

**-జగిత్యాల మున్సిపల్ లో 50 స్థానాల్లో గెలుస్తాం**
**-జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట**
**-బీ ఫామ్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 19 :** పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని, పదేళ్లు కష్టపడి పార్టీ జెండా మోసిన వారికి టిక్కెట్లు ఇస్తామని, కార్యకర్తలకు నష్టం జరిగితే ఎంతటి త్యాగానికైనా సిద్ధమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.రాజ్యాంగ నిబంధనలు.. నైతిక విలువల గురించి ఏ పార్టీలో ఉన్న డో తెలియని వ్యక్తి మాట్లాడటం పట్ల జీవన్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అభివృద్ధి కోసం ప్రభుత్వ పెద్దలను కలవడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కని,ప్రభుత్వం కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే మద్దతు ఇవ్వడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మంచి పనులు చేసినప్పుడు ప్రతి పక్షాలు స్వాగతించడం పరిపాటి అని, సి ఎం రేవంత్ రెడ్డి గత సంక్షేమ పథకాలు కొనసాగిస్తూడ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, 500 లకే సిలిండర్ పథకాలను, సన్న బియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి, మంజూరుకు కృషి చేస్తుండడం బాధ్యత అని ఆయన అన్నారు.ఇటీవల రెండు విమానాశ్రమాలు ఏర్పాటు చేయాలనీ కేంద్ర మంత్రిని కలిశారన్నారు.2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను జగిత్యాల ఎమ్మెల్యేగా బోర్నపల్లి వంతెన కోసం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించి,నిధులు మంజూరు చేసారన్నారు.అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలవడం.. ప్రభుత్వంతో కలిసి పని చేయటాన్ని ఎవరు విబేధించటం లేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎమ్మెల్యే జోక్యం ఏమిటి అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను నిలదీశారు. ఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితి అధ్యక్షుల్లో 13 మంది కాంగ్రెసులో కలిస్తే,నేను మాత్రమే కలవలేదన్నారు.జగిత్యాల శాసన సభ్యుడిగా..జగిత్యాల ప్రాంత అభివృద్ధిలో బాగంగా జగిత్యాలలో బస్ డిపో,విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక భావజాలంతో టీడీపీ ఏర్పాటు చేశారన్నారు.చంద్ర బాబు నాయుడు అల్లుడు అయి ఉండి కూడా తెలుగు దేశం పార్టీనీ విభేదించారు.తదనంతరం టీడీపీ లో చేరి,ఆధిపత్యం చెలాయించారని,దీంతో మంత్రి వర్గ పదవికి తాను రాజీనామా చేసి రాజీనామా పత్రంను గవర్నర్‌కు పంపించినట్లు వివరించారు..ఇప్పటికి రికార్డుల్లో ఉందని, పరిశీలించుకోమని సంజయ్ కి సూచించారు. పార్టీ ఫిరాయింపుల చట్టం 1985 లో రాజ్యాంగంలో పొందుపర్చారని, ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చివరి రక్తం బొట్టు వరకు పోరాడుతా అని ప్రాణాలు కోల్పోయారన్నారు.దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రాణాలు త్యాగం చేశారని, టీడీపీ శాసన సభ రద్దు చేసిన తర్వాత..కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. 1984 లో పార్లమెంట్ ఎన్నికలు జరుగగా,చొక్కారావు ఆధ్వర్యంలో 1984 డిసెంబర్‌లో కాంగ్రెసులో చేరానని,వాస్తవాలు తెలుసుకోవాలని,నైతిక విలువలు,పార్టీ ఫిరాయింపులు, కాంగ్రెస్ నుండి ఎంపికై, టీ ఆర్ ఎస్ లో ఎమ్మెల్యే వ్యతిరేకంగా చేరడంతో 2014లో కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడిగా అందరం వ్యతిరేకించినట్లు తెలిపారు. తన నాయకత్వంలో అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేసి, గవర్నర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలల్లో 30 కోట్లు నిధులు తీసుకువచ్చిన, 10 కోట్లు ఉపాధి హామీ నిధులు.. 10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు, 10 కోట్లు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే హక్కులకు అడ్డం పడుతున్నారన్నారు. తమ హక్కులు కోసం మాట్లాడుతున్నాం అందరిని ఒప్పించి మెప్పించి, యావర్ రోడ్డు 40 ఫిట్ల రోడ్డు ను 60 ఫీట్లు విస్తరించినట్లు వెల్లడించారు.కూకట్ పల్లి తర్వాత కేవలం జగిత్యాలలో మాత్రమే జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసినట్లు వివరించారు. వ్యవసాయ కళాశాల, 25 ఎకరాల్లో మామిడి మార్కెట్, నాక్ శిక్షణ కేంద్రం, ఐటీఐ కలశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 200 ఎకరాల భూమి సేకరించి 4000 మంది నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 4000 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కాంగ్రెస్ కు పేరు వస్తుందని డబుల్ బెడ్రూం తెర పైకి తీసుకువచ్చారు. నూకపల్లి డబుల్ బెడ్రూం లో అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కోసం ప్రభుత్వానికి నివేదించిన.. మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.ఎమ్మెల్యే డబుల్ బెడ్రూం ఇళ్ల లో మౌలిక వసతులూ కల్పించకుండా ఎన్నికల ముందు లబ్ది కోసం డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసారని,ఎవరి గౌరీ శంకర్ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ కంపెనీ అని,నూకపల్లి డబుల్ బెడ్రూం..పనులు..జగిత్యాల పట్టణంలో పనులు అన్ని ఒక్కరికే సింగిల్ టెండర్ తో..జగిత్యాల పట్టణానికి టీ యు ఎఫ్ ఐ డి సిగత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు ఎందుకు చేయలేదో ఎమ్మెల్యే కే తెలియలన్నారు. 15 కోట్లకు సింగిల్ టెండర్ 3 శాతం అధికం అని, అగ్రిమెంట్ లేకుండా పనులు.. ఇదేనా అభివృద్ధి అని, పనుల్లో పారదర్శకత పాటించడం ఎమ్మెల్యేగా బాధ్యత కాదా అని నిలదీశారు.

**ఉన్న మాట అంటే ఎమ్మెల్యేకు ఉలుకెందుకు..**

పదేళ్ల లో మీ దౌర్జన్యాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. పదేళ్ల నుండి ఎవరు కాంగ్రెస్ పార్టీ జెండా మోశారు వారికి గుర్తింపు ఇవ్వాలని, టికెట్ల గురించి అధిష్టానం చూసుకుంటదన్నారు. పార్టీ గురించి..టికెట్ల గురించి మాట్లాడటానికి నువ్వు ఎవరుడ రేవంత్ రెడ్డి ప్రజా పాలన పై ప్రజల్లో సానుకూలత ఉంది.. జగిత్యాలలో 50 స్థానాలు గెలుస్తాం పదేళ్లు కష్టపడ్డ వారు అనుభవించాల.. అవకాశ వాదులు అనుభవించాలా.. గెలుపోటములు సహజం..ఎమ్మెల్యే ఏ పార్టీ..మా పార్టీ గురించి మాట్లాడటానికి నువ్వెవరు..అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ ఆదర్శం.. జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్ మల్లికార్జునక్ ఖర్గే..రాహుల్ గాంధీ.. నినాదాలు..అంబేద్కర్ నిలువెత్తు చిత్రం ఎదుట నిబంధనలు తుంగలో తొక్కి అంబేద్కర్ ను అవమానించావు అని అన్నారు.కార్యకర్తల హక్కులను కాపాడటం వారి కోసం నిలబడటం నా బాధ్యత అని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఆశావహుల్లో గందరగోళం సృష్టించడానికి కౌన్సిలర్ టికెట్ కోసం నమూనా పత్రాన్ని రూపొందించారని,అది నింపాలని సూచించారని,ఈ అంశాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి తెలిపారు.యావర్ రోడ్డు విస్తరణకు ఎవరు అడ్డుపడుతున్నారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. యావర్ రోడ్డు విస్తరించాలని కలెక్టర్ కు నేను లేఖ రాస్తే ఎమ్మెల్యే అడ్డుపడడంతో విస్తారన జాప్యం కావడానికి కారణం ఎమ్మెల్యే అని,మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి పెట్రోల్ పంపు ఆక్రమణలు తొలగించకుండా బాధ్యతలు విస్మరించారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్, కళ్లేపల్లి దుర్గయ్య,బింగి రవి,తోపారపు లావణ్య రజనీకాంత్,తోపారపు రాజేందర్, పులి రాము,పల్లికొండ రాజు,చిరంజీవి, షకీల్,బందారి విజయ్,బండపల్లి మధు, తిరుపతి,జుంబర్తి రవి,వజ్రమ్మ , గుమ్ముల రాజేశ్,శివ,గంగాధర్, జనార్ధన్,రాజేశం,శ్రీహరి,లావణ్య సింగరావు,జున్ను రాజేందర్, మున్నా, కమాలొద్దీన్, గుగ్గిళ్ళ హరీశ్, గుంటీ జగదీశ్వర్, మోగిలి, బారీక్, బడుగు రాజేందర్, ధర రమేష్ బాబు, జిల్లా గంగాధర్,నక్క జీవన్, రియాజ్, హరి, బొల్లి శేఖర్ పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవం

**-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**




**చురకలు ప్రతినిధి కోరుట్లజనవరి 19 :** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన క్రికెట్ క్రీడాకారుల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో క్రీడా మైదానం లేకపోయినా గ్రామస్తులే స్వయంగా చందాలు వేసుకొని ఎంతో కష్టపడి క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ప్రశంసించారు ఇలాంటి సామూహిక ప్రయత్నా లు గ్రామ ఐక్యతను పెంపొందించ డమే కాకుండా యువతలో క్రీడాస్ఫూర్తిని మరింత బలపరుస్తాయని అన్నారు అలాగే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు కుల మత భేదాలను పక్కనబెట్టి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని నిలబెట్టుకోవాలని కోరారు.యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను అలవరుచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆకాంక్షించారు

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-109 దరఖాస్తుల రాక**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 19 :** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు 109 వచ్చాయి.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

**పరిహారం చెక్కు అందించిన ఇంచార్జి కలెక్టర్**

సెర్ప్‌లో సీసీ గా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు. ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో సీసీ సదయ్య మరణించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ.లక్ష 50వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ గీత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, స్త్రీనిధి ఆర్ఎం భూకైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాలను చారిత్రక,ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



**-మాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్ జనవరి 19 :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో శాతవాహన తొలి రాజధాని చారిత్రక ప్రదేశంతో పాటు,పవిత్ర గోదావరితీరం, ప్రాచీనశ్రీపార్వతికోటేశ్వరస్వామి పుణ్యక్షేత్రం కలిగిన కోటిలిం గాల ప్రాంతాన్ని చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేయాలని వెల్గటూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి తీరప్రాంతాలు, పలు ఆలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో పర్యాటకులరద్దీపెరిగి ఆప్రాంతాలు అభివృద్ధి చెందడంతోపాటు ప్రభుత్వానికి పలురకాలుగా ఆదాయంసమకూరుతుందని,తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ వ్యాప్త చరిత్ర కలిగిన ప్రదేశం గోదావరితీర కోటిలింగాల ప్రాంతాన్ని ఇక్కడి ప్రభుత్వం పర్యాటకంగా అభివృద్ధి చేపట్టక పోవడం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల తనమిత్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్ లోని గోదావరితీర పర్యాటక ప్రాంతాలను పర్యటిం చి అక్కడి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గుర్తుచేశారు. కోటిలింగాలను గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్నిరకాల అవకాశాలున్నా ప్రభుత్వాలుపట్టించుకోకపోవడంవిచారకరమన్నారు.శాతవాహనుల మొదటి రాజధానిగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో ఒక మ్యూజియం ఏర్పాటు చేయడం చేసి చరిత్రను బావితరాలకు అందించడం తోపాటు పర్యాటకులను ఆకర్శించే విదంగా రాబోయే గోదావరి పుష్కరాల వరకు అన్ని రకాల అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వాన్ని ఈ ప్రాంత ప్రజాప్రతినిధులను కోరారు.